

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 21 ఏప్రిల్ 2026 పేజీలు : 04


# చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పి.రుప్పాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

- రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను చేయడం నా పూర్వజన్మ సుకృతం.
- మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజానీకం





మహిళలతో కలిసి కలశం మోస్తున్న మంత్రి సవిత. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

**రొద్దం. ఏప్రిల్ 20 ప్రభాతవార్త.**

మండల పరిధిలోని పెద్దమంతూరు పంచాయతీ పిరుప్పాల గ్రామంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సవిత కు మాల మహానాడు అధ్యక్షుడు పీఎం శంకర్ భారీ గజమాలతో స్వాగతిస్తూ గ్రామ ప్రజలు బాణాసంచ పేల్చుతూ తప్పేట్లతో ఆ ప్రాంతం మారుమొగింది ఎస్సీ కాలనీవాసులు భారీ ఎత్తున జ్యోతులతో మంత్రిని స్వాగతం పలుకగా మంత్రి కూడా వారితో మమేకమై కలశంతో అంబేద్కర్ విగ్రహానికి ప్రదక్షణలు చేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం రొప్పాల గ్రామస్తులు బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని నా దృష్టికి తీసుకుని వస్తే మా నాన్నగారి జ్ఞాపకార్థం విగ్రహం బహుకరించి నేను విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావడం మా పూర్వజన్మ సుకృతం అని అంతేకాకుండా మాన్యశ్రీ చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా ఇక్కడ ఈ కార్యక్రమాన్ని చేయడం చాలా సంతోషంగా ఉందని ఇవే కాకుండా మండల వ్యాప్తంగా పలుచోట్ల విగ్రహాలు ఏర్పాటు చేసుకుందామని ఎన్ డి ఏ కూటమి వచ్చిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి దూసుకుపోతుందని నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పెద్దమంతూరు పంచాయతీలో నూతనంగా రోడ్లు భవనాలు ఏర్పాటు చేసుకుంటున్నామని రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలియజేసింది ఈ కార్యక్రమంలో నరహరి మాధవ నాయుడు వెంకటరామిరెడ్డి టైలర్ ఆంజనేయులు చంద్రమోళి ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ యు నరసింహులు మారెప్ప వీరాంజనేయులు రామచంద్ర అరుణ్ రెడ్డి చిన్నమంతురు పవన్ మంజు మహబూబ్ బాషా ఈ జనార్ధన్ సిద్ధన్న గంగాధర్ రుద్ర ప్రసాద్ వేణుగోపాల్ నాగేష్ నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాయదుర్గంలో చరిత్ర సృష్టించిన చంద్రబాబు జన్మదిన వేడుకలు

- పది రోజులపాటు వేడుకలు - రాష్ట్రంలోనే ప్రముఖ మంత్రులు ఎమ్మెల్యేలు హాజరు





వారం రోజులుగా జరిగిన సీఎం జన్మదిన వేడుకల దృశ్యాలు

రాయదుర్గంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు నిర్వహించిన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు రాష్ట్రంలోనే ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచాయి ఎమ్మెల్యే కాల్వ ఆధ్వర్యంలో ప్రగతిబాట పట్టిన రాయదుర్గం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా రూ.కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాయదుర్గం నియోజకవర్గంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. రాయదుర్గం పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సహకారంతో కొత్తగా నిర్మించిన సిమెంట్, తారు రోడ్లు, తాగునీటి పైపు లైన్, డ్రైనేజీ వ్యవస్థలు, భవనాలకు భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు జరిగాయి. ముఖ్యగా గోనబావిలో ఆగిపోయిన బాలికల ఆశ్రమ పాఠశాల రూ.12కోట్లతో పునః ప్రారంభించారు. నేమకల్లులో రూ.27కోట్ల విలువైన సూర్యాఘర్ పథకాన్ని ప్రారంభించారు. వీటితో పాటు గోకులం షెడ్లు, తాగునీటి పథకాలు, రాయదుర్గం ఆస్పత్రిలో తాగు నీటిశుద్ధి కేంద్రం ప్రజలకు అంకితం చేశారు. దేశం గర్వించతగ్గ జాతీయ నాయకులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, మహర్షి వాల్మీకి విగ్రహాలను విష్కరించారు. రాయల నాటి చారిత్రక ఘట్టాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన భువన విజయం నాటకం ఆద్యాంతం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. యువ నాయకుడు కాలవ భరత్ ఆధ్వర్యంలో కాలవ ఫౌండేషన్ క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించార రాయదుర్గం అభివృద్ధికి ప్రముఖుల హామీలు...రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో పలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధుల మంజూరుకు మంత్రుల నుండి స్పష్టమైన హామీ లభించింది. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా నియోజకవర్గానికి పలువురు మంత్రులు, ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే కాలవ వారి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వినతి మేరకు ఆయా పనులకు సంబంధించిన మంత్రులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నియోజవర్గంలో పలు గ్రామీణ రహదారుల అభివృద్ధి, విస్తరణకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అంగీకరించారు. రాయదుర్గం ఏరియా ఆసుపత్రికి అవసరమైన వైద్య నిపుణులు, ఇతర సిబ్బంది నియామకం, మోలిక వసతుల కల్పనతో పాటు ఆగిపోయిన భవన నిర్మానాలు పూర్తి చేయడానికి రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి సూర్య కుమార్ యాదవ్ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసుల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను గొట్టిపాటి రవికుమార్ కు వివరించడంతో ఆయన వెంటనే స్పందించారు. అవసరమైన వ్యవసాయ విద్యుత్ సర్వీసులతో పాటు ట్రాన్స్ ఫార్మర్లు, మూడు కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ల మంజూరుకు హామీ ఇచ్చారు. అట్లాగే

**రాయదుర్గం ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్ల రాష్ట్రానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తూ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వినూత్నంగా పది రోజుల పాటు ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రగతి పండుగ పేరుతో గ్రామాల్లో అభివృద్ధి తో పాటు పండుగ వాతావరణాన్ని నెలకొల్పేలా భువన విజయం సాంస్కృతిక కార్యక్రమాలు, . యువత, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొనేలా కార్యక్రమాలు రూపకల్పన చేయడం విశేషం. ఈ కార్యక్రమాలు రాయదుర్గం నియోజకవర్గంలో ఆధ్యాత్మికత, అభివృద్ధి, సామాజిక చైతన్యాన్ని కలగలిపిన విధంగా పది రోజులపాటు కొనసాగాయి. నాయకుడి పట్ల కాలవ నిబద్ధత తమ నాయకుడిపై ఉన్న అచంచలమైన అభిమానాన్ని ఆధ్యాత్మిక రూపంలో ఎమ్మెల్యే కాలవ చాటుకున్నారు.

ఆయన సతీసమేతంగా స్వయంగా దీక్షలో ఉండి, ప్రతి రోజూ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాయదుర్గం గడ్డపై వెలసిన జంబుకేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పది రోజుల పాటు సాగిన ఈ హోమాలు నియోజకవర్గంలో సరికొత్త వాతావరణాన్ని నింపాయి. ఈ హోమాల్లో కేవలం ఎన్డీఏ పక్ష కూటమి నేతలు, కార్యకర్తలే కాకుండా సామాన్య ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూర్ణాహుతి రోజున రాయదుర్గం ఆధ్యాత్మిక క్షేత్రాన్ని తలపించింది. వచ్చిన భక్తులందరికీ ప్రసాద వితరణ మరియు అన్నదానం ఏర్పాటు చేశారు.

దైవ కృపతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగుతారని, రాయదుర్గం పుణ్యభూమిలో జరిగిన ఈ హోమ ఫలితం రాష్ట్రమంతటికీ శుభం చేకూరుస్తుందని వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. "నాయకుడి క్షేమం...రాష్ట్రానికి శుభం" అనే నినాదంతో సాగిన ఈ పది రోజుల ఉత్సవం భక్తికి, అభిమానానికి నిదర్శనంగా నిలిచింది. కాలవ శ్రీనివాసులు చేపట్టిన ఈ అద్భుత ఆధ్యాత్మిక యజ్ఞం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ వైభవం రాష్ట్ర ప్రగతికి కొత్త ఊపిరిని ఇస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఒకవైపు హోమాలతో ఆధ్యాత్మిక పరిమళం, మరోవైపు ప్రారంభోత్సవాలతో అభివృద్ధి పలకరింపు. వెరసి

మిగతా 4 లో...

# సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా కళ్యాణదుర్గంలో భారీ రక్తదాన యజ్ఞం

జనసంద్రంగా మారిన శిబిరం - 7,439 మంది రక్తదానం చేసి రికార్డు సృష్టి

**బీటీపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువకు ఎన్టీ రామారావు లేదా చంద్రబాబు నాయుడు పేర్లను ప్రతిపాదిస్తామని ఎమ్మెల్యే ప్రకటన**



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు రక్తదానం చేస్తున్న దృశ్యం



జనసంద్రంగా మారిన రక్తదాన శిబిరం

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించు కుని కళ్యాణదుర్గంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం అపూర్వ విజయాన్ని సాధించింది. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నాయకత్వంలో సోమవారం ప్రజా వేదికలో జరిగిన ఈ కార్యక్రమం భారీ స్థాయిలో ప్రజాదరణ పొందింది. శిబిరం ముగిసే సమయానికి మొత్తం 7,439 మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేచోట రక్తదానం జరగడం అరుదైన ఘట్టంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకే ఎమ్మెల్యే సురేంద్రబాబు స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటు ఎస్సార్ కన్స్ట్రక్షన్స్ ప్రతినిధులు యశ్వంత్, రాజగోపాల్, వెంకటేశులు కూడా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపునకు స్పందించిన ప్రజలు, ఉద్యోగులు, యువకులు, కార్మికులు, రైతులు, వికలాంగులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో శిబిరం జనసంద్రంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరంగా కొనసాగిన ఈ కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో సాగింది. రక్త సేకరణలో రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్య బృందాలు సేవలందించాయి. నియోజకవర్గం వ్యాప్తంగా వైద్య సిబ్బంది సమన్వయంతో ఈ యజ్ఞం విజయ వంతమైందని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. రక్తదాతలకు అల్పాహారం, భోజనంతో పాటు స్టెయిన్లెస్ స్టీల్ నీటి బాటిళ్లు, కూల్ డ్రింక్ బాటిళ్ల బహుమతిగా అందజేశారు. కార్యక్రమం అంతటా ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని రక్తదాతలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతగా ఈ మహా రక్తదాన యజ్ఞాన్ని నిర్వహించామని తెలిపారు. అలాగే బీటీపీ-కుందుర్పి బ్రాంచి కాలువ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే ప్రాజెక్టు అమలులో ముఖ్యమంత్రి మద్దతు గర్వకారణమని పేర్కొన్నారు. బి టి పి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువకు హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు రూపకల్పన చేసిన నందమూరి తారక రామారావు లేదా విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు పేర్లను ప్రతిపాదిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తాను ఇచ్చిన పిలుపునకు స్పందించి భారీ సంఖ్యలో పాల్గొన్న రక్తదాతలకు ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో.. సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు





కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, నరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, టిడిపి నాయకులు

**కదిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం కదిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రముఖ ప్రసిద్ధి గాంచిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి 76 టెంకాయలను ఆలయంలో కొట్టారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామరావు విగ్రహం ఎదుట టిడిపి నాయకులు, కార్యకర్తలు తయారు చేసిన పెద్ద కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుజీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఒక సారి చరిత్రను, వర్తమానాన్ని, భవిష్యత్తు గురించి ఆలోచిస్తే అందరికీ గుర్తుకు వచ్చే నాయకులు చంద్రబాబు అన్నారు. గత జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం, అరాచక పాలన జరిగితే రాష్ట్రం తిరోగమణ దిశగా పయనిస్తే రాష్ట్రాన్ని రక్షించుకోవాలని మరోసారి చంద్రబాబునాయుడుకు ముఖ్యమంత్రిగా పట్టం కట్టారన్నారు. బాబు ప్రస్తానాన్ని గమనిస్తే తమలాంటి నాయకులకు ఆదర్శమన్నారు. ఒక చిన్న కుటుంబంలో పుట్టి అత్యున్నత స్థానానికి రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి నాటి నుంచి నేటి నుంచి రాష్ట్ర రాజకీల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో కూడా చంద్రబాబు చుట్టూ తిరుగుతున్నాయన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించిన నాయకుడిగా దేశ చరిత్రలో చంద్రబాబు నాయుడు నిలిచారన్నారు. 75 పూర్తి చేసుకుని 76లోకి అడుగు పెడుతున్నప్పటికీ యువకునిలాగా ఆరోగ్యంలో ఆలోచనలో నూతన ఉత్సాహంతో పోటీ పడుతున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా నేడు పరుగులు పెడుతుందంటే చంద్రబాబునాయయుడుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపాలన్నది చంద్రబాబు లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే పట్టణంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఉన్న అన్నా క్యాంటీన్‌లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కమిషన్ రాష్ట్ర డైరెక్టర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పర్వీన్ భాను, నాయకులు వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అల్ఫా ముస్తఫా, కొలిమి జీలాన్, రంగారెడ్డి, మహబూబ్‌బాషా, ఫయాజ్, నాయకులు బావుద్దీన్, నౌషద్, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలు ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరు వినియోగించాలి -మహిళల భద్రత అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పి జగదీష్







అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ర్యాలీలో పాల్గొన్న ఎస్పి జగదీష్

**గుంతకల్లు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

మహిళలు ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి జగదీష్ పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గం పోలీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఓ కళ్యాణ మండపంలో మహిళలు, బాలబాలికలకు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్పి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం మహిళల భద్రతకై తీసుకుంటున్న చర్యల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు ఆత్మ రక్షణ అవసరమన్న ఆయన శక్తి యాప్ ఒక అన్నలా, తమ్ముడిలా, గన్‌మెన్‌లా అండగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు శక్తి యాప్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ లాంటివ కనిపిస్తే 1972కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల సహకారంతో 2024-25 ఏడాదిలో జిల్లాలో నేరాలు 10 శాతం తగ్గించగలిగామన్నారు. 2025లో పలు రకాల నేరాల్లో 5 కోట్ల ప్రాపర్టీ పోయిందని గుర్తు చేశారు. కేవలం సైబర్ క్రైమ్ లోనే 61 కోట్లు వెళ్లిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా మహిళలు సైబర్ క్రైమ్, ఫోక్సో, దిశా, నిర్భయ లాంటి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీసులు అన్నివేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్నారన్నారు. అనంతరం ఎస్పి పట్టణ పురవీధుల గుండా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, డిఎస్పి శ్రీనివాస్, మహిళా విభాగం డిఎస్పి మహబూబ్‌బాషా, వన్ టౌన్, టూ టౌన్, రూరల్ సిఐలు బి.మనోహర్, సురేష్, ప్రవీణ్‌కుమార్, తహశీల్దార్ రమాదేవి, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్, జనసేన పార్టీ నాయకులు వాసగిరి మణికంఠ, బిజెపి మహిళా నాయకురాలు వనగొంది విజయలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రన్న స్ఫూర్తితో రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి

- 22నెలల కాలంలో రూ.120కోట్లతో రోడ్లు వేశాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు
- ఆలయాల్లో పూజలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు
- ఐకేపీ మహిళలకు సెల్ ఫోన్లు పంపిణీ.. జనగణన ధృవీకరించుకున్న ఎమ్మెల్యే



కేక్ కట్ చేసి తినిపిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఓ వైపు అభివృద్ధి కార్యక్రమాలు, ఇంకోవైపు సేవా కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్ని నిర్వహించారు. రామగిరి మండలం పోలేపల్లి పంచాయతీ అక్కంపల్లి గ్రామంలో జరిగిన చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ప్రసిద్ధి చెందిన చెన్నరాయునిస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు పేరు మీదుగా గోత్ర నామాలతో అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ.. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత అక్కంపల్లి సమీపం నుంచి చెన్నరాయుని స్వామి దేవస్థానం వరకు 1కోటి రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన 16వందల మీటర్ల సిసి రోడ్డును స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ రోడ్డుపై అందగా ముగ్గులు వేశారు. పెద్ద ఎత్తున వేడుకల్ని నిర్వహించిన గ్రామస్థుల్ని ఎమ్మెల్యే అభినందించారు. చెన్నరాయునిస్వామి దేవస్థానం అభివృద్ధి కి 2లక్షల విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఆలయానికి రోడ్డు వేయాలన్న సంకల్పం స్వామి వారు రాత్రికి రాత్రే కల్పించారన్నారు. తమకు భగవంతుడు ఈ అవకాశాన్ని ఇవ్వడం అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోజున ప్రారంభించడం

మిగతా 4లో...

# అనంతపురంలో రెడ్డి కళ్యాణ మండపం నిర్మాణానికి సన్నాహాలు

- కళ్యాణ మండపం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న నేతలు



రెడ్డి కళ్యాణ మండపానికి భూమి పూజలు చేస్తున్న నేతలు

**అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో**

చాలా కాలంగా వాయిదా పడుతూ వచ్చిన రెడ్డి కళ్యాణ మండపం నిర్మాణానికి సన్నాహాలు వేగవంతమయ్యాయి. కొందరు ముఖ్యులు నగరంలోని ముఖ్య దాతలు కలిసి కళ్యాణ మండపం నిర్మాణానికి, గదుల నిర్మాణానికి విరాళాల సేకరణకు ప్రయత్నాలు చేస్తున్నారు. రాబోయే రోజుల్లో జిల్లావ్యాప్తంగా తిరిగి దాతలను కలవాలని ఆలోచనలో ఉన్నారు. ఇతర సామాజిక వర్గాల వారు ఎందరో కళ్యాణ మండపాలు నిర్మించుకున్నారు. మనం కూడా మంచి కళ్యాణ మండపం నిర్మించుకోవాలని ఆలోచన తో ఈ మధ్య కాలంలో నిర్వాహకుల ప్రయత్నాలు ఊపందుకున్నాయి. సోమవారం అనంతపురం రెడ్డి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్డి కళ్యాణ మండపం ప్రహరీ గోడ నిర్మాణ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతపురం రెడ్డి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో, అనంతపురంలో జాతీయ రహదారి ప్రక్కన హైదరాబాద్ చిప్స్ హోటల్ వెనుక భాగంలో నిర్మాణంలో ఉన్న రెడ్డి కళ్యాణ మండపం ప్రహరీ గోడ నిర్మాణానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళ్యాణ మండప నిర్మాణార్థం విరాళాలు అందించిన పలువురు దాతలు, ప్రముఖులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా, పూజా కార్యక్రమానికి హాజరైన పలువురు దాతలు,ప్రముఖులు కళ్యాణ మండప నిర్మాణానికి తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు రావడం విశేషంగా నిలిచింది. అనంతపురం రెడ్డి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రధాన భవనం నిర్మాణ పూజా కార్యక్రమం త్వరలోనే మరింత వైభవంగా నిర్వహించబడు తుందని, ఆ కార్యక్రమానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆహ్వానితులని తెలిపారు. సమాజంలోని అందరి సహకారంతో రెడ్డి కళ్యాణ మండపం నిర్మాణం విజయవంతంగా ముందుకు సాగుతోందని నిర్వాహకులు తెలిపారు.




## బిఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా అవార్డు అందుకున్న మనవల ఆంజనేయులు

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

విజయవాడలోని కళాక్షేత్రంలో తెలుగు కళారత్నాలు, సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నవ భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో జాతీయ కవి సమ్మేళనం, కూచిపూడి, భరత నాట్యం, క్లాసికల్, సినీ గేయాల విభావరి నిర్వహించారు. అలాగే సాంస్కృతిక సామాజిక సేవా అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ ప్రదానోత్సవంలో అనంతపురం జిల్లా పామిడి మండలానికి చెందిన సామాజిక ఉద్యమ నేత, అఖిల భారత బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మనవల ఆంజనేయులు అవార్డు అందుకున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ నిర్వాహకులు యువీ రత్నం, ఉషోదయ ఫౌండేషన్ ఉషారాణిలు ఈ అవార్డు



అవార్డు అందుకుంటున్న మనవల ఆంజనేయులు

అందించారు. ఈ సందర్భంగా మనవల ఆంజనేయులు మాట్లాడుతూ.. ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. తోటి వారికి సేవ చేయడం గొప్పవరమన్నారు. ఆ సేవలోనే తనకు ఎంతో ఆనందం ఉందని తెలిపారు. మున్ముందు మరింత సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

## ఈ నెల 23లోపు అభ్యంతరాలు తెలియజేయండి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మండల పరిషత్, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్‌ల కింద పని చేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల /పాఠశాల సహాయకులు/ప్రధానోపాధ్యాయులు సాధారణ సీనియారిటీ జాబితాను (సబ్జెక్టు వారిగా, మీడియం వారీగా) ఉపాధ్యాయ సమాచార వ్యవస్థ (టిఐఎస్) ఆధారంగా వారి మేనేజ్‌మెంట్ వారిగా రూపొందించినట్లు కావున జాబితా డిఈఓ బ్లాగ్‌స్పట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 23 సాయంత్రం 5:00లోపు తెలియజేయాలని డిఇఓ ప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యంతరాల సమర్పణకు తప్పకుండా ఉపాధ్యాయుడి పూర్తి పేరు, హోదా, సంబంధిత వివరాలు, సీనియారిటీ జాబితాలో తప్పిదం ఎక్కడ ఉందో స్పష్టంగా పేర్కొనాలి, ఆధారాలు లేదా సంబంధిత సాక్ష్యాలు జత చేయాలని తెలిపారు. లిస్ట్‌లోలేని ఉపాధ్యాయులు ఖచ్చితంగా వారి వివరములు నమోదు చేసుకోవాలి, సంబంధిత మండల విద్యాశాఖాధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు సాధారణ సీనియారిటీ జాబితాను పరిశీలించి వారి వద్ద పని చేసే ఉపాధ్యాయులు సస్పెన్షన్‌లో ఉన్న లేక సెలవులో ఉన్న, ఏ ఇతర కారణాల వల్లనైనా వారు తాత్కాలిక సీనియారిటీ జాబితాలో లేనిచో వెంటనే ఈ కార్యాలయమునకు తెలియచేయాలి, లేనియెడల సంబంధిత మండల విద్యాశాఖాధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు బాధ్యత వహించవలసి వస్తుందన్నారు. ఫారిన్ సర్వీసులో పని చేస్తున్న ఉపాధ్యాయులు కూడా ఉపాధ్యాయులు తాత్కాలిక సీనియారిటీ జాబితాలో ఉన్నారో లేరో అని సరిచూసుకోవాల్సిందిగా తెలియజేశారు. గడువు తర్వాత అందించిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోబడవని వారు తెలియజేశారు.

## ఈ నెలాఖరు వరకు వడ్డీ మాఫీ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 2015-16 నుంచి 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకం కింద తీసుకున్న రుణాలపై వడ్డీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన ఉత్తర్వులు ఏప్రిల్ నెలాఖరుతో ముగుస్తుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు యం.కుముద తెలిపారు. 2025 డిసెంబర్ వరకు వారి రుణ ఖాతాలో వడ్డీని పూర్తిగా రద్దు చేస్తామన్నారు. వడ్డీపోను మిగిలిన అసలు మొత్తం రుణాన్ని 2026 ఏప్రిల్ 30తేదిలోపు చెల్లించాలని సూచించారు. కాబట్టి లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గడువు తేదీ తర్వాత ఈ సదుపాయం రద్దు చేస్తామన్నారు. అనంతరం రుణ గ్రహీతలు అసలు, వడ్డీను పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. కాబట్టి ప్రభుత్వం వారు నిరుపేద ఎస్సి లబ్దిదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఒకవేళ నిర్ణీత గడువులోపు అసలు చెల్లించకుంటూ ఈ వడ్డీ మాఫీ అవకాశం రద్దవుతుందని, లబ్దిదారులు అసలుతోపాటు వడ్డీని కూడా పూర్తి చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.

## రాజకీయ ఉద్దండుడు చంద్రబాబునాయుడు

### - ఘనంగా అమరావతి రూపశిల్పి చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ వేడుకలు

పామిడి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాజకీయాల్లో అపార అనుభవాన్ని ఘడించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయ ఉద్దండుడుగా గుర్తింపును పొందారని పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్ చౌదరీ, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవ్ కుమార్, పట్టణ కన్వీనర్ బొమ్మా మోహన్‌కృష్ణ పేర్కొన్నారు. టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 76వ జన్మదినోత్సవ వేడుకను పురష్కరించకుని సోమవారం ఆపార్టీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ జాతి మెచ్చిన రాజకీయ అభ్యూదయవాది నిజాయితీ నిబద్దతకు మారుపేరుగా నిలుస్తున్న చంద్రబాబు నాయుడు రాజకీకాల్లో అలుపెరుగని యోధుడని అభివర్ణించారు. విజన్ 2047 పేరుతో నావ్యాంధ్రను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడు పేరు ప్రజారాజధాని అమరావతి రూపకర్తగా చరిత్ర లో నిలిచిపోతుందని తెలిపారు.

సాంకేతికత పారదర్శకతతో అభివృద్ధికి మార్గదర్శకుడిగా నిలుస్తున్న చంద్ర బాబునాయుడు సారాథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని తెలియజేశారు. రాజకీయాల్లో అపార అనుభవాన్ని



చంద్రబాబునాయుడి జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేస్తున్న టిడిపి నాయకులు.

ఘడించిన చంద్రబాబు నాయుడు మంచి పరిపాలనాధ్యక్షులుగా ఖ్యాతిని పొందారని తెలుగుదేశం పార్టీని దేశవ్యాప్తింగా విస్తరింపజేసి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యహరించిన దేశ రాజకీయాలను సైతం శాసించే స్థాయికి చేరుకోవటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్, జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, పట్టణ కన్వీనర్ పఠాన్ ఖలందర్, యువనాయకులు రవి, నాయకులు రాజేష్‌నాయక్, బోయశేఖర్, గాధిలింగగౌడ్, వడ్డే ఆనంద్, హమాలి గోపాల్,కుమార్, హుసేన్ఫీర, నల్లబోతుల శ్రీనివాసులు, ఎస్సీ సెల్ నాయకులు మండ్ల రాజు, గజరాంపల్లి మారుతీవరప్రసాద్‌రెడ్డి, ఓబుళాపురం వెంకటేష్, దేవరపల్లి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

నార్పల ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకల్లో జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు పాల్గొన్నారు. అంగరంగా వైభావంగా కార్యకర్తల నడుమ కేరింతలతో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలు, నాయకులు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం వర్ధిలాలి అనే నినాదంతో సభా ప్రాంగణం మారుమోగింది. కేక్ కటింగ్ అనంతరం నార్పల మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి అనాథ ఆశ్రమం లో చిన్న పిల్లలకు అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం లో సాగునీటి సంఘము అధ్యక్షులు ఆలం నాగార్జున నాయుడు,మండల అధ్యక్షులు తలారి కుళ్లాయప్ప, సింగల్ విండో చెర్మన్ మహేష్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులుఎర్రినాగప్ప,క్లస్టర్ ఇంచార్జ్ పి ఎల్ లక్ష్మి నారాయణ, మాజీ ఎంపీటీసీ రాఘవ నాయుడు ,రాజు,నారాయణ స్వామి,వెంకటనారా యణ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ లువెంకటేష్, నాగభూషణ,గ్రామ కమిటీ అధ్యక్షులు,మండల సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,మాజీ సర్పంచ్ లు కార్యకర్తలు నాయకులు ఉత్సాహంగా జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## బళ్లారి జంక్షన్ అన్న క్యాంటీన్‌లో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏపీ అరె కటిక రాష్ట్ర చైర్మన్ హరికృష్ణారావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళి, అనంతపురం మార్కెట్ యార్డు చైర్మన్ బల్లా పల్లవి, మాజీ మేయర్ స్వరూప, పార్టీ సీనియర్ నాయకులు రాయల్ మురళి, బళ్లారి నౌషద్ అలీ, పార్టీ నాయకులతో కలిసి అన్న క్యాంటీన్‌ను సందర్శించి, హాజరైన ప్రజలతో నారాచంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం క్యాంటీన్‌కు విచ్చేసిన ప్రజలకు భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా పూలనాగరాజు మాట్లాడుతూ.. అన్ని దానాల్లో అన్నదానం అత్యంత గొప్పదని మన సంస్కృతి చెప్తోందన్నారు. పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం పెట్టే లక్ష్యంతో అన్న క్యాంటీన్ వ్యవస్థను చంద్రబాబు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఒక రోజు అన్న క్యాంటీన్ల నిర్వహణకు నారాభువనేశ్వరి 76 లక్షలు విరాళంగా అందించడం ఆదర్శనీయమన్నారు. పేదల కోసం ఆలోచించి అన్ని అన్న క్యాంటీన్లో ఉచిత భోజనం అందించడం భువనేశ్వరి దాతృత్వానికి నిదర్శనమని పూల నాగరాజు తెలిపారు. గతంలో 2కి కిలో బియ్యంతో ఎన్టీఆర్ గారు సంక్షేమానికి శ్రీకారం చుట్టారని, అదే స్ఫూర్తితో గతంలో చంద్రబాబు గారు అన్న క్యాంటీన్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. పేదల కడుపు నింపడాన్ని కూడా ఓర్చుకోలేక జగన్ రెడ్డి అన్న క్యాంటీన్ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. జగన్ రెడ్డి అరాచకాన్ని ఎదురొడ్డి గత ఐదేళ్లు పార్టీ నాయకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అన్న క్యాంటీన్లు నిర్వహించారన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరికీ మూడు పూటలా భోజనం ఏర్పాటు కల్పించామన్నారు. తల్లికి చెల్లికి కూడు పెట్టకుండా గెంటేసిన జగన్ రెడ్డికి పేదోడి కడుపు మంట ఎలా తెలుస్తుందని పూల నాగరాజు ప్రశ్నించారు. ఎన్ని కష్టాలొచ్చినా.. ఇబ్బందులొచ్చినా అన్న క్యాంటీన్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ అత్యంత విజయవంతంగా నడిపిస్తున్నారన్నారు. పేదల కోసం నిరంతరం ఆలోచించే చంద్రబాబుకి పేదల ఆశీర్వాదం, దైవ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పూల నాగరాజు తెలిపారు.



చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా బోజనం చేస్తున్న టిడిపి నేతలు

## జెఎన్‌టియుఏలో ఇద్దరికి కారుణ్య నియామకం

అనంతపురం సిటీ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏలో పని చేస్తూ ఆకస్మికంగా మృతి చెందిన వారి కుటుంబీకులకు కారుణ్య నియామకం కింద, ఆఫీస్ సబార్డినేటర్లుగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. జెఎన్‌టియుఏలో పని చేస్తూ మృతిచెందిన గణపతి కుమారుడు ప్రసాద్ రామచంద్రకు, నాగభూషణం కుమారుడు గిరిధర్‌లకు ఆఫీస్ సబార్డినేటర్లుగా నియమిస్తూ జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యతో కలిసి సోమవారం ఉత్తర్వులను అందించారు.



కారుణ్య నియామక ఉత్తర్వులు అందిస్తున్న జెఎన్‌టియఏ విసి

## 25న జడ్పి సర్వసభ్య సమావేశం

అనంతపురం సిటీ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని ఈ నెల 25న నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జడ్పి సమావేశ మందిరంలో సర్వ సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశానికి జిల్లా పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన సూచించారు.

## ఏసిఏ సౌత్‌జోన్ అండర్-19 జట్టుకు ఇద్దరు ఎంపిక

అనంతపురం సిటీ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఏసిఏ సౌత్‌జోన్ అండర్-19 బాలుర జట్టుకు జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏసిఏ అండర్-19 ఇంటర్‌జోనల్ క్రికెట్ టోర్నీకి జిల్లా నుంచి మణిదీప్, భువనేశ్వర్, కార్తిక్ చౌదరిలు ఎంపిక కాగా స్టాండ్‌బైగా వరుణ్‌సాయి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. మూలపాడు క్రికెట్ గ్రౌండ్‌లో జరగనున్న వండే ఇంటర్‌జోనల్ క్రికెట్‌లో వీరు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా క్రీడాకారులను ఆయన అభినందించారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 20 ప్రభాతవార్తఅనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, రమేష్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 504 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు అక్కడికక్కడే జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యను పరిష్కరించే క్రమంలో సంబంధిత శాఖ అధికారులు అత్యంత ప్రాధాన్యత తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో స్వీకరించిన వినతులను ఎండార్స్మెంట్ చేసి ఆయా అర్జీదారులకు అందజేయాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కు సంబంధిత శాఖ అధికారులు హాజరు కాలేక పోయినప్పుడు వారి ప్రతినిధిగా వచ్చిన అధికారి పూర్తి స్థాయిలో నివేదించాల్సి ఉంటుందన్నారు. పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే జనగణన నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని సూచించారు.ఈనెల 29న ఇండియన్ రెస్పాన్స్ సొసైటీ సర్వసభ్య సమావేశం మరియు నూతన కార్యవర్గం ఏర్పాటు జరగనున్నదని జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మాలోల తెలిపారు. అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ లోని జీవిత కాలం సభ్యులు, సభ్యత్వం కలిగిన సభ్యులు మాత్రమే రెడ్ క్రాస్ గుర్తింపు కార్డుతో బుధవారం ఉదయం 10 గంటలకు రెవెన్యూ భవన్ కలెక్టర్ కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి రవి, డిసిఓ అరుణకుమారి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిసి వీర్రాజు, ఏపిఎస్ ఆర్టిసి ఆర్ఎం శ్రీలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిఆర్డిఏ పిడి శైలజ, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, చేనేత జౌళి శాఖ ఏడి వరప్రసాద్, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి ప్రేమ్ చంద్, హౌసింగ్ పిడి శైలజ, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డి నేటర్ గంగాధర్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

## పాలిసెట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### డిఆర్ఓ ఎ.మాలోల

అనంతపురం కలెక్టరేట్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా పాలిసెట్2026 ప్రవేశ పరీక్ష జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో కూడా ఆ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎ. మాలోల ఆదేశించారు. సోమవారం ఉదయంకలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాలోల మాట్లాడుతూ 3 సంవత్సరాల డిప్లమా కోర్సులలో ప్రవేశం కోసం రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించడంజరుగుతున్నదన్నారు. ఈనెల 25న ఉదయం 11 గం"నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని జిల్లాలోని ఆరు పట్టణ కేంద్రాలలో మరియు 31 పరీక్ష కేంద్రాలలో సుమారు 9745 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. అనంతపురంలో 12 కేంద్రాలు కళ్యాణ్ దుర్గం 4 గుంతకల్ గుత్తి 2 ఉరవకొండ 2 తాడిపత్రి 8 కేంద్రాలలోప్రవేశ పరీక్ష జరగనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసు, రెవెన్యూ, విద్యా, విద్యుత్, ఏపీఎస్ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ శాఖలుప్రత్యేక చర్యలు తీసుకొని ప్రవేశ పరీక్షను విజయవంతం చేయాలన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని పరీక్షలు కేంద్రాలకు తగినంత సిబ్బంది మరియు సాయుధ దళాలను నియమించాలని అలాగే అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష ప్రశ్నా మరియు జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాగ్రత్తగా ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈసమావేశంలోఅనంతపురం పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు పాలి సెట్ కన్వీనర్ జయ చంద్ర రెడ్డి, ఉరవకొండ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ అష్రఫ్ అలీ, గుంతకల్ ప్రిన్సిపాల్ రమణారెడ్డి గుత్తి ప్రిన్సిపాల్ రఘునంద్, కళ్యాణ్ దుర్గం ప్రిన్సిపాల్ బాదుషా తదితరులు పాల్గొన్నారు.



వీఆర్వో మలోల

## సీనియర్ జర్నలిస్టు గాజుల రఘునాథ్‌కు వినికిడి యంత్రం వితరణ

అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో

తీవ్రమైన అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న మన తోటి సీనియర్ జర్నలిస్టు రఘునాథ్‌కు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మినారాయణ అంబికా ఫౌండేషన్ ట్రస్టు ద్వారా అడగగానే వినికిడి యంత్రాన్ని అందించారు. అంబిక ఫౌండేషన్ ట్రస్టు ద్వారా నిర్వహించిన ఉచిత వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అంబికా లక్ష్మినారాయణ కుమారుడు విక్కీ, చేతుల మీదగా ఏమినేని రవిచంద్ర, సంధనం రవికుమార్, ప్రజాశక్తి రవిచంద్ర, యన్ యమ్ బాషా రఘునాథ్ భార్య విజయశ్రీ సమక్షంలో అందించారు. రఘునాథ్ కుటుంబానికి సహకారం అందించిన ఎంపీ అంబికా లక్ష్మినారాయణకి జర్నలిస్టుల కుటుంబం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## హంద్రీనీవాను నాశనం చేసిన క్రెడిట్ మీదే,

### చంద్రబాబు హయాంలో నిధులు పారడం తప్ప నీళ్లు పారలేదు.

### మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :

హంద్రీనీవాను నాశనం చేసిన క్రెడిట్ తెలుగుదేశం పార్టీ నేతలదేనని రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడతూ ప్రాజెక్టులంటే రైతులకు నీళ్లు ఇవ్వడానికనేది దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్వచనమైతే, కాంట్రాక్టర్లకు దోచి పెట్టడానికి అనేది చంద్రబాబు నిర్వచనమన్నారు.ఏలినాటి శనిలా చంద్రబాబు రాష్ట్రానికిదాపురించాడని. చంద్రబాబు హయాంలో నిధులు పారడం తప్ప నీళ్లు పారలేదన్నారు. రైతుల ప్రయోజనాలను తుంగలో తొక్కి నరని,హంద్రీనీవా కాలువను తాము మొదలుపెట్టామని టీడీపీ నాయకులు డబ్బా కొట్టుకుంటున్నారని కాని హంద్రీనీవా కాలువకు దివంగత ఎన్టీఆర్ డీపీఆర్ చేయించారన్నారు. రాయలసీమ జిల్లాలకు 40 టీఎంసీల తాగు, సాగునీరు అందించే ఏకైక ప్రాజెక్ట్ ఇది అన్నారు. 40 టీఎంసీల నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారాతీసుకురావడం సాధ్యం కాదని చెప్పి కేవలం 5 టీఎంసీల తాగునీటికి పరిమితం చేస్తూ చంద్రబాబుజీఓతెచ్చారన్నారు. 52టీఎంసీలనీటిని తీసుకొచ్చామని టీడీపీవాళ్లు గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఎక్కడికి తీసుకొచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కుప్పంకునీళ్లుతీసుకుపోవాలనే ఉద్దేశంతో కాలువకు కాంక్రీట్ లైనింగ్ వేశారు. ఫలితంగా కాలువ కింద ఉన్న వందలాది గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటి వేలాదిబోర్లు ఎండిపోయాయని,హంద్రీనీవా నుంచి 63 టీఎంసీలకు పెంచి, మరోవైపు గాలేరు-నగరి ద్వారా చిత్తూరు జిల్లాకు 20 టీఎంసీల నీటిని ఎత్తిపోతల పథకం ద్వారా తరలిచేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనులు కూడా చేపట్టారు. దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయి. అంటే మొత్తం 83 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు చర్యలు తీసుకున్నారని, చంద్రబాబు 43 టీఎంసీలకే పరిమితం చేసి, కేవలం ఆయన బినామీ కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే 3850 కోట్లతో కాలువ లైనింగ్ పనులు చేపట్టారన్నారు. పనులన్నీ నాసిరకంగా చేపట్టారన్నారు. మీకు కమీషన్లు ఇచ్చే కంపెనీలకు పనులు కట్టబెట్టారన్నారు. అనంతపురం నుంచి చిత్తూరు దాకా చేపట్టిన లైనింగ్ పనులకు సంబంధించి వందచోట్ల కంకరమొత్తం రాలిపోయిందన్నారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా నామ మాత్రపు ఖర్చుతో పేరూరు డ్యాంకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. ఎందుకంటే వారికి నిధులు పారాలి. నీళ్లు కాదని,డ్యాం ఎండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల సత్యసాయి జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించినా లాభం లేకపోయిందని, రైతుల కు పొలాలకు నీళ్లివ్వాల్సిన ప్రాజెక్ట్‌ను కాంట్రాక్టర్లకు వరప్రదాయణిగా మార్చుతున్న మీది బతుకునా? జిల్లా మంత్రులకు సిగ్గుండాలి. నిధులు తెచ్చుకో లేకపోతే పదవులకు రాజీనామాలు చేయండి. నాసిరకం లైనింగ్ పనులపై విచారణకు ఆదేశించి చర్యలు తీసుకోవాలి, పిల్లకాలవల నిర్మాణాలకు టెండర్లు పిలిచి పూర్తి చేయాలని లేదంటే ప్రజాకోర్టులో తప్పకుండా శిక్ష వేస్తారన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

## సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు - 129 వినతుల స్వీకరణ

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం తగదని జిల్లా ఎస్పీ జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి బాధితులు తమ సమస్యలు చెప్పుకునేందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ బాధితులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కుటుంబ కలహాలు, రస్తా సమస్యలు ఆర్థిక మోసాలు, తదితర సమస్యలపై అర్జీలను స్వీకరించారు. మొత్తం 129 పిటీషన్లను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.



ఫిర్యాదుదారుల సమస్యలను వింటున్న ఎస్పీ



గ్రీవెన్స్ కు హాజరైన బాధితులు

## నిషేదిత మెడికల్ మందులను అమ్ముతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి - ఎఫ్‌టియు నేతలు

అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో

మెడికల్ మాఫియా జిల్లాలో నిషేధ మందులు, సిరప్‌లను విచ్చలవిడిగా అమ్మకాలు, డ్రగ్ ఇన్స్పెక్టర్ల అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) కోరారు. ఆదివారం అనంతపురం జిల్లాలో తాడిపత్రి పట్టణంలోని న్యూకేర్ మెడికల్ స్టోర్ యజమాని నాగేశ్వరరావు తిరుపతి నగరానికి ఫిబ్రవరి 10వ తారీఖున తాపెంటడాల్ ట్యాబ్లెట్స్ లెనిడాల్ 100ఎంజి అండ్ ఆస్పోరిల్-సి 33 బాక్సులను అక్రమంగా సరఫరా చేసినట్లు తెలుస్తోందన్నారు. ఇవి డాక్టర్ రసీదు ఉంటేనే మెడికల్ స్టోర్లలో పరిమితంగా ఇవ్వవలసి ఉంది, అయితే వీటిని డాక్టర్ రాసిన స్లిప్పులు లేకుండానే పిచ్చలవిడిగా యువతకు ఇవ్వడం జరుగుతోందన్నారు. యువత వీటిని తీసుకోవడం వలన మత్తు వచ్చే విధంగా ఉండడంతో వారి ఆరోగ్యం చెడిపోవడం, మత్తులో అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడడం జరుగుతుందన్నారు. ఈ టాబ్లెట్లు గంజాయితో సమానమని డాక్టర్లు తెలపడం జరుగుతోందన్నారు. ఈ మెడికల్ బాక్సులను తిరుపతి నగరంలో పోలీసులు పట్టుకొని పూర్తి విచారణ జరిగితే అనంతపురం జిల్లాకు సంబంధించిన వారు సరఫరా చేసినారని పోలీసుల విచారణలో తేలడంతో ఎనిమిది మంది మీద క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మెడికల్ మాఫియా నిషేధించిన మందులు సిరప్పులను విచ్చలవిడిగా మెడికల్ షాపుల్లో విక్రయాలు జరుగుతున్నాయి కొంత మంది ఆర్ఎంపీ డాక్టర్లు తెలిసి తెలియని జ్ఞానంతో టెర్రైస్ మందులను ఇస్తూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీయడం జరుగుతున్నది. ఒక్క గుంతకల్ మండలంలో 150 మంది ఆర్ఎంపీ డాక్టర్లు పనిచేస్తున్నారంటే ఏ విధంగా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారో అర్థం చేసుకో వచ్చును. డ్రగ్ ఇన్స్పెక్టర్ల విచ్చలవిడి అవినీతి వలన చూసి చూడనట్టు వదిలేస్తుండడంతో మెడికల్ ఏజెన్సీలు మెడికల్ షాపులు ప్రభుత్వ అనుమతి పొందని మెడిసిన్స్, జనరిక్ మందులను అధికరేట్లకు విక్రయిస్తూ ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారు. అదనపు ఏడి వీరకుమార్ రెడ్డి పిచ్చలవిడి అవినీతి వలన జిల్లాలో ఈ పరిస్థితి దాపరించినది. కావున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తమరు ఈ విషయం పైన వెంటనే స్పందించి ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిషేధించిన మందులను విక్రయిస్తున్న మెడికల్ ఏజెన్సీలు, మెడికల్ షాపులను పరిశీలించి వాటి లైసెన్సులను రద్దు చేస్తూ, ఆర్ఎంపి డాక్టర్ల పని విధానంపై విచారణ జరిపి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలి, అదేవిధంగా జిల్లాలో మెడికల్ మాఫియా విచ్చలవిడితనాన్ని కొనసాగించడానికి కారణమైన డ్రగ్ అధికారి అదనపు ఏడి వీర కుమార్ రెడ్డి నీ సస్పెండ్ చేస్తూ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ విషయాలన్నీ దినపత్రికలలో మీడియాలలో పెద్ద ఎత్తున ప్రసారాలు జరిగిన ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు స్పందించక పోవడంతో పూర్తి నిర్లక్ష్యం బాధ్యత రాహిత్యం అవినీతి కారణమని తెలుపుతున్నాము. ఇప్పటికైనా తమరు స్పందించి మెడికల్ మాఫియా, డ్రగ్ ఇన్స్పెక్టర్ల అవినీతి మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రెవిన్యూ అధికారి(డిఆర్ఓ) మలోలకి కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో మెమోరాండాన్ని ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్, నగర అధ్యక్షులు దావీద్, అరుణోదయ నాయకుడు చంద్రప్ప, ముత్యాలు, ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు నరసప్ప, ఈశ్వరయ్య, రామంజి, అంజి తదితరులు పాల్గొన్నారు.



డిఆర్‌ఓకు వినతిపత్రం అందజేసి, సమస్యను వివరిస్తున్న ఎఫ్‌టియు నేతలు

**CHANGE OF NAME**

I, Yaparla Sudhakar Reddy (old name) S/o. Late Yaparla Venkata Reddy, Residing at D.No. 6-777, Varugu Madi Swamy Street, Narapala Village & Mandal, Ananthapuramu Dist. A.P. - 515 425, I have Changed my Name to **YAPARLA SUDHAKARA REDDY** (New Name).

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | **24 to 40/General Funds/APUFIDC/ 15th FC/2026-27/TO (General Funds)** |
| 2. | Scope of work | Providing of CC Rods and Drainsand shed and RO Plant and Panel Board and Compound wall, Hire Tractor in atp. |
| 3. | No. of Works | **28 Nos.** |
| 4. | Estimate Cost Ranging | **Rs. 2.10 to 49.90 Lakhs** |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in.

**sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu**

**వ్యవసాయ మార్కెట్ కమిటి, హిందూపురం**

**టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం. 05/UDC/2026 తేది: 04.2026

వ్యవసాయ మార్కెట్ కమిటీ, హిందూపురం మార్కెట్ యార్డు యందు జరుగుచున్న ఫలహార, భోజనశాల మరియు శీతలపానీయముల షాపు, బారామసాల షాపు సంవత్సరము పాటు (29.04.2026 నుండి 28.04.2027 వరకు) నిర్వహించుటకు షీల్డు టెండర్లు పిలువబడును. ధరవత్తు మొత్తమును SECRETARY, AGRICULTURAL MARKET COMMITTEE, HINDUPUR వారి పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ తీసి మీ పేరును నమోదు చేసుకొనవలెను. మిగతా వివరముల కొరకు తేది: 21.04.2026 నుండి 27.04.2026 వరకు కార్యాలయపు పనివేళల నందు ఉదయము 10.00 గం.,ల నుండి సాయంత్రము 5.00గం..ల వరకు టెండర్ షెడ్యూల్ కొరకు సంప్రదించగలరు. షీల్డు టెండర్ల ఓపెన్ తేది: 28.04.2026 మధ్యాహ్నము 03.00 గం.లకు నిర్వహించబడును.

| వ.నెం. | టెండరు పేరు | ధరావత్తు మొత్తం |
|---|---|---|
| 1. | మార్కెట్ యార్డు, హిందూపురం నందు క్యాంటీన్ నెం. I | 70,000/- |
| 2. | మార్కెట్ యార్డు, హిందూపురం నందు క్యాంటీన్ నెం. II | 70,000/- |
| 3. | మార్కెట్ యార్డు, హిందూపురం నందు శీతలపానీయములు షాపు | 70,000/- |
| 4. | మార్కెట్ యార్డు, హిందూపురం నందు బారామసాల షాపు | 30,000/- |

సదరు షీల్డు టెండర్లు ఆమోదించుటకు మరియు వాయిదావేయుటకు శ్రీయుత ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప వారికి అధికారము కలదు.

సం/- శ్రీ యు.అశ్వర్థనారాయణరెడ్డి, అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, హిందూపురం.

సం/- యం.యల్.నరసింహ మూర్తి, ప్రత్యేకశ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటి, హిందూపురం.

